విమాన ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఏసీ చైర్మన్



ఆల్విన్‌కాలనీ: అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఘటనపై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాలపై కుప్పకూలిన ఘటన తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బాలానగర్: ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నాయని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చెరబండ రాజు నగర్‌లోని జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని ఎంఈఓ హరిచంద్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ్ జ్యోతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైనేజీ లైన్ పనుల్లో నాణ్యత పాటించాలి

ఆల్విన్‌కాలనీ: భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాసాని శంకర్, దాతి రమేష్, వెంకట్రావు, కటిక రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త శ్రీనివాస్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్‌కు చెందిన సంఘ సంస్కర్త తెలంగాణ విద్యుత్ సంస్థలో అకౌంట్ ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తున్న క్లెం శ్రీనివాస్ రెడ్డికి ఇటీవల అమెరికాకు చెందిన బర్లింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ని ఢిల్లీలో అందజేసింది. ఈ సందర్భంగా శుక్రవారం మోతీనగర్‌లోని ఆయన నివాసంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కలిసి సన్మానించారు. రాబోయే రోజుల్లో కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాజశేఖర్, చీర ఆనంద్, సర్వేశ్వర్, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట/మోతీనగర్: ఆయా డివిజన్‌లలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం మూసాపేట డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి చెరువు వద్ద నాలా నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దాని మీద బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. అనంతరం వార్డు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.



మూసాపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కబీర్‌నగర్ నాలాకు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేసి దానిపై శ్లాబ్ నిర్మించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. నీటి సమస్య రాకుండ తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

ఉచిత ఓపీని సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

మోతీనగర్: శ్రీమంజు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు సూపర్‌సిక్స్ ఎక్స్‌క్లూజివ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు ప్రతి రెండవ శనివారం ఉచిత ఓపీ, మందులపైనా, రక్త పరీక్షలపైనా 20 శాతం తగ్గింపు , స్కానింగులపై 30 శాతం తగ్గింపు, ఉచిత డైటీషియన్ కన్సల్టేషన్ కూడా ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డా. ప్రవీణ్, డా. గౌతమి, డా. బిందు, హాస్పిటల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు అనూష, మానస, ఆసుపత్రి జనరల్ మేనేజర్ రామన్‌దాస్, ఆసుపత్రి సెంట్రల్ హెడ్ అబ్దుల్ రజాక్, మార్కెటింగ్ మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జునయాదవ్, బోయిన్‌పల్లి వ్యవసాయ కూరగాయల మార్కెట్ డైరెక్టర్ నల్లోల రాజేందర్, ఏ బ్లాక్ మైనార్టీ అధ్యక్షుడు షాయిన్‌షా, మహిళా విభాగం డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మహేష్‌గౌడ్, అర్జున్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బండి రమేష్, కార్యకర్తలు

35 మందితో ఇందిరమ్మ కమిటీ

బాలానగర్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం గుర్తిస్తుందని, వారిని తగిన విధంగా గౌరవిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో ఇందిరమ్మ కమిటీని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో డివిజన్, నియోజకవర్గం, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గురువారం జరిగిన విమాన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అదేవిధంగా బాబ్జీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన 75 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

కూకట్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని శుక్రవారం సుమారు 200 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మూసాపేట: బాలాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ భీమ లింగప్ప శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు ఇందువిల్లా, ఇందు అపార్టుమెంట్, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీలోని మహేంద్ర అపార్టుమెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలోని శ్రీహరి హర క్షేత్రంలో శనివారం శ్రీకోదండ రామస్వామి ఆలయ శిఖర సంప్రోక్షణ, సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం 8గంటలకు అహోబిల జీయర్ స్వామి కరకమలములచే కుంభప్రోక్షణ, 11గంటలకు సీతారాముల కల్యాణం, సామ్రాజ్య పట్టాభిషేకం, అనంతరం అన్న సమారాధన, సాయంత్రం భరత్ నగర్ కాలనీలో హనుమంత్ సేవ రాముల వారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు.



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

స్మార్ట్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి చేయాలి

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్‌నగర్‌లో జరుగుతున్న స్మార్ట్ వాటర్ డ్రైన్ పనులను పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ బాబూరావు అన్నారు. శుక్రవారం నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా నిర్మిస్తున్న స్టామ్ వాటర్ డ్రైన్ పనులను వర్షాకాలం దృష్ట్యా వేగవంతం చేయాలని, చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి నీరు చేరుతాయని తెలిపారు. కార్యక్రమంలో హబీబ్‌నగర్ ప్రెసిడెంట్ యాదుల్, ఖదీర్, ఫైయాజ్, ఖాజా స్థానికులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు

20 వరకు వివిధ కార్యక్రమాలు, పూజలు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 32వ వార్షిక బ్రహ్మోత్సవాలు 14వ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి, కమిటి సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం పుత్రకామేష్టి యాగం, సంతాన యోగ్యతకై ఉదయం 10 గంటలకు గరుడ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు శేషవాహన సేవ, ఆదివారం వివాహ యోగ్యతకై కల్యాణమస్తు శుభ వివాహ ప్రాప్తి సర్వదోష నివారణ యాగం, సంతానం లేనివారికి పుత్ర కామేష్టి యాగం, ఉదయం 8 గంటలకు సూర్య ప్రభ అశ్వ వాహన సేవ, సాయంత్రం 6 గంటలకు హంస వాహన సేవ, 16న మృత్యుంజయ హోమం, భక్తులచే సామూహిక లక్ష పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు గజ వాహన సేవ, 17న శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పంచామృత మహాభిషేకం, పట్టువస్త్ర అలంకరణ, మహాలక్ష్మి హోమం, సామూహిక లక్ష కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకు హనుమద్వాహన సేవ, 18న లక్ష్మీ గణపతి స్వామి వారికి సహస్ర పట్టాభిషేకం, మహా సుదర్శన హోమం, సాయంత్రం 6 గంటలకు కల్పవృక్ష వాహన సేవ, 19న భక్తులచే సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామివ్రతం, సాయంత్రం 6 గంటలకు గరుడ వాహన సేవ, 20న మహా పూర్ణాహుతి, చక్రస్నానం, మహా కల్యాణోత్సవం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం, ధ్వజావరోహణ, ఊంజల్ సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జేఎన్‌టీయూహెచ్‌లో స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ యొక్క ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ సంయుక్తంగా ఐఈఈఈ పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్‌ను ఉదయం 10 గంటలకు సెమినార్ హాలులో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూహెచ్ ఉప కులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. పరిశోధన, నాయకత్వం, నూతన ఆవిష్కరణల అభివృద్ధికి మౌలిక తూనికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సుస్థిర విద్యుత్ శక్తి రంగంలో విద్యార్థుల పాత్రను వివరించారు. ఐఈఈఈ పీఈఎస్ రీజియన్ 10 కార్యదర్శి డా. వీఎస్‌కే మూర్తి బాలిజే పల్లి ఐఈఈఈ గ్లోబల్ లక్ష్యాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. జి. వెంకట నరసింహారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ ఐఈఈఈ పీఈఎస్ చాప్టర్ సలహాదారు డా. కె. నాగ సుజాత, ప్రొఫెసర్, ఈసీఈ ప్రొఫెసర్ డా. కె. అనితా షీల, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ విభాగం హెడ్, ప్రొఫెసర్ డా. కె. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.